# బీసీల ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా బీసీ సేన కార్యక్రమాలు

**• షాద్‌నగర్‌లో మహిళలకు ఉపాధి దిశగా వన్డే ఓరియెంటెడ్ ఇన్‌కమ్ జనరేట్ సర్టిఫికెట్ ప్రోగ్రాం**

**• బీసీ సేన నియోజకవర్గ ఇన్చార్జి పేట జయ శ్రీకాంత్ అధ్యక్షతనతో కార్యక్రమం విజయవంతం**

**• ముఖ్య అతిథులుగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, జిల్లా అధ్యక్షుడు సదర్ శీను**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 27:** షాద్‌నగర్ పట్టణంలో బీసీ సేన ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో వన్డే ఓరియెంటెడ్ ఇన్‌కమ్ జనరేట్ సర్టిఫికెట్ ప్రోగ్రాంను గాంధీ నగర్ కాలనీలో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పేట జయ శ్రీకాంత్, టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతి ఆధ్వర్యంలో, ఆలియా సుల్తానా గారి పర్యవేక్షణలో సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ విజయలక్ష్మి రాథోడ్, బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఇంటి నుంచే ఆదాయం సంపాదించే మార్గాలు, చిన్న పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పిస్తూ ఆచరణాత్మక శిక్షణ అందించారు. శిక్షణ పూర్తి చేసిన 150 మందికి పైగా మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.విజయ లక్ష్మి రాథోడ్ మాట్లాడుతూ.... బీసీ సేన జయ శ్రీకాంత్ రిఫర్ చేస్తే హాస్పిటల్ లో ఓపీ సేవలు తీసుకోను అని చెప్పారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం, సమాజం బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామీణ, పట్టణ మహిళలకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కొత్త దిశ చూపిస్తాయని పేర్కొన్నారు.మహిళల ఆత్మవిశ్వాసం, ఉపాధి నైపుణ్యాలు పెంపొందించేందుకు బీసీ సేన నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ ... మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి రాజకీయ చైతన్యం, ఐక్యత భావం, సామాజిక సేవల దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఆర్థికంగా బలపరిచేందుకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బీసీ సేన వారి స్వజన్యంతో నిర్వహించిన చేతి వృత్తుల ఎగ్జిబిషన్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఫెమినా మహిళా సేవా మండలి తరపున సర్టిఫికెట్లు అందజేయడం అభినందనీయమని అన్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ మాట్లాడుతూ...మహిళల్లోని సృజనాత్మక కళలను వెలికి తీసేందుకు ఈ వేదిక దోహదపడిందని, మహిళా చైతన్యం, ఐక్యతను చాటిందని ప్రశంసించారు. మహిళలు వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదగేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా అధ్యక్షులు సదర్ శీను మాట్లాడుతూ...మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే బీసీ సేన ప్రధాన లక్ష్యమని, జిల్లా వ్యాప్తంగా మహిళా ప్రతిభను వెలికి తీసేలా కార్యక్రమాలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఎటువంటి రాజకీయ స్వలాభం ఆశించకుండా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ఇలాంటి శిక్షణలు కొనసాగిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీను, షాబాద్ మండల్ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, మండల్ నియోజకవర్గ కార్యదర్శి విటల్, కొందుర్గు మండల్ అధ్యక్షురాలు అనిత గౌడ్, హాజిపల్లి గ్రామ అధ్యక్షురాలు సరళ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు అనిత, మూడో వార్డు అధ్యక్షురాలు శారద అనసూయ, నాలుగో వార్డు అధ్యక్షురాలు పద్మ, 17వ వార్డు అధ్యక్షురాలు యాదమ్మ, 22వ వార్డు అధ్యక్షురాలు విజయలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

# మీ అక్షరాలు సమాజానికి మార్గ నిర్దేశం చూపాలి

**• యూనిక్ పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ అనురాధ సూచన • జాతీయ సమైక్యతా ఉత్తమ సేవల పురస్కారం గ్రహీత జర్నలిస్ట్ దిర్శిణం శంకర్‌కు ఘన సన్మానం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 27:** సమాజంలో నెలకొన్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజలను చైతన్యవంతులను చేసే శక్తి అక్షరాలకు ఉందని, అలాంటి అక్షరాలు సమాజానికి దారి చూపాలని యూనిక్ పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ అనురాధ అన్నారు.షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని యూనిక్ పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ నరేందర్ అనురాధ ఆధ్వర్యంలో నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, రచయిత జర్నలిస్ట్ దిర్శిణం శంకర్‌కు అభినందించి శాలువాతో ఘన సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూడపత్రికా రచన కేవలం వార్తల ప్రచురణకే పరిమితం కాకుండా.. సమాజాన్ని మేల్కొల్పే సాధనంగా మారాలని అన్నారు. దిర్శిణం శంకర్ గారి కథనాలు ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథంతో, బాధ్యతాయుతమైన జర్నలిజానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా ఆయన రచనలు యువతను ఆలోచింపజేసేలా, సమాజంలో సానుకూల మార్పుకు ప్రేరణనిచ్చేలా ఉన్నాయని పేర్కొన్నారు.నేషనల్ ఇంటిగ్రేషన్ ఎక్సలెన్స్ అవార్డు ఆయన జర్నలిస్టు సేవలకు లభించిన గౌరవమని, ఇలాంటి అవార్డులు మరింత బాధ్యతతో ప్రజల పక్షాన నిలబడి రచనలు చేయడానికి ప్రోత్సాహం ఇస్తాయని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ దిర్శిణం శంకర్ మాట్లాడుతూడవిద్యార్థి దశ నుంచే అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని అలవర్చుకోవాలని జర్నలిస్ట్ దిర్శిణం శంకర్ పిలుపునిచ్చారు. ప్రశ్నించే తత్వమే వ్యక్తిగత వికాసానికి, సామాజిక మార్పుకు బలమైన పునాది అవుతుందని ఆయన పేర్కొన్నారు.నేటి విద్యావ్యవస్థలో పాఠ్యాంశాలతో పాటు ఆలోచనా స్వేచ్ఛ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో నాటాల్సిన అవసరం ఉందని శంకర్ అన్నారు. అన్యాయంపై ప్రశ్నించే ధైర్యం విద్యార్థులకు కొత్త జ్ఞానాన్ని అందించడమే కాక, సమాజంలోని లోపాలను గుర్తించి సరిదిద్దే చైతన్యాన్ని కలిగిస్తుందని తెలిపారు.ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన అక్షరాలతో మార్గం చూపుతానని స్పష్టం చేశారు.నేటి తరం యువత సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడం అత్యంత కీలకమని జర్నలిస్ట్ దిర్శిణం శంకర్ అన్నారు. ఆలోచనా విధానంలో మార్పు వ్యక్తిగత వికాసంతో పాటు సామాజిక పురోగతికి, ఆలోచనా స్వేచ్ఛకు దారి తీస్తుందని పేర్కొన్నారు.అన్యాయంపై ప్రశ్నించే ధైర్యం యువతకు కొత్త జ్ఞానాన్ని అందించడమే కాకుండా సమాజంలోని సాంప్రదాయాలు, ధర్మబద్ధత, వ్యవస్థలను సవాలు చేసే శక్తిని ఇస్తుందని చెప్పారు. అన్యాయాన్ని ఎదిరించి సత్యాన్ని సాధించే సాహసం ఉన్న తరమే దేశాన్ని కొత్త దిశలో నడిపించగలదని స్పష్టం చేశారు.ధైర్య సాహసాల్లో భగత్ సింగ్, పోరాట పటిమలో సుభాష్ చంద్రబోస్, ఆశయ సాధనలో శతకర్ణి, సాహసంలో కొమరం భీం, విప్లవ ఉద్యమంలో అల్లూరి సీతారామ రాజు, తెగించి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ, శాంతి సహనంలో మహాత్మా గాంధీ, ప్రాణత్యాగంలో వీర సావర్కర్, తిరుగుబాటు ఉద్యమంలో రాణి రుద్రమ, సంఘ సంస్కరణలో లాలా లజపతి రాయ్, చట్టాల రూపకల్పనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, విజ్ఞాన సముద్రంలా స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆలోచనా విధానాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ మహనీయుల ఆత్మస్థైర్యాన్ని అనుసరించి యువత తమ ఆలోచనా విధానాన్ని పరివర్తన చేసుకోవాలని సూచించారు. కేవలం ఉద్యోగం లేదా వ్యక్తిగత సౌఖ్యం కోసం కాకుండా, సమాజంలోని లోపాలను వెలికితీసి సరిదిద్దే దృఢసంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రశ్నించే యువతే సమాజాన్ని మలిచి నూతన భారత నిర్మాణానికి పునాది వేస్తుందని తెలిపారు.ఆలోచనా స్వేచ్ఛ, సాహసం, సామాజిక బాధ్యతతో కూడిన యువశక్తి వివక్ష లేని నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.నిజాయితీతో చేసే రచనలే సమాజంలో దీర్ఘకాల ప్రభావం చూపుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిన చిరుమర్తి





**• చిట్యాల్లో కారు జోరు.. కార్యకర్తల హుషారు**

**తొలి అక్షరం/చిట్యాల జనవరి 27:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మున్సిపాలిటీ 2వ వార్డుకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షబానా అజీముద్దీన్ ఆ పార్టీకి చెందిన యాభై కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పట్టణ కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమం కుంటునపడ్డాయి..డైవర్షన్ పాలిటిక్స్ తో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాజకీయ పబ్బం గడుపుతున్నాడు..అతి తక్కువ సమయంలో ఇంత వ్యతిరేకత మూటకట్టుకున్న దిక్కుమాలిన సీఎం రేవంత్ రెడ్డి..ఈ దేశంలో ఇన్ని తిట్లు తిన్న ఏకైక దరిద్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..మార్పు మార్పు అంటూ నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన దరిద్రపు పార్టీ కాంగ్రెస్ పార్టీ..కాంగ్రెస్ పార్టీ మోసాలకు బలైపోయామని ఇప్పుడు ప్రజలందరూ బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త పథకాలను ఇవ్వకపోవడమే గాక ఉన్న పథకాలను రద్దు చేసి పేదోల్ల పొట్టకొడుతుంది. ముందు చూపుతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది..బాలింతలకు ఆసరా ఇచ్చిన కెసిఆర్ కిట్ పథకాన్ని పూర్తిగా ఆపేసిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి..సన్నబియ్యం అనే పథకం గతంలో కేసీఆర్ తెచ్చినదే, ఈ దేశంలో గురుకుల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెట్టిన దమ్మున్న నాయకుడు కేసీఆర్..చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చాకా దాని ఊసేలేకుండా చేశారు.తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన బతుకమ్మ పండుగకి కెసిఆర్ అందించిన బతుకమ్మ చీరలను పేరుమార్చి ఇందిరమ్మ చీరలంటూ ఎన్నికల సమయంలో పంపిణీ చేస్తున్నారు..ఆడబిడ్డల, రైతన్నల శాపనార్థాలు ఈ రాష్ట్రానికి మంచిది కాదు...రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు ప్రజలకు భద్రత లేదు, రక్షణ లేదు..ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ నాయకులు మీ ఇంటి చుట్టూ చక్కర్లు కొడుతున్నారు..వారికి ఎన్నికలలో ఓట్లు సీట్లు తప్పా మన పేదప్రజల కష్టాలు, బాధలు పట్టవు..బిఆర్ఎస్‌కి ఓటేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ఈ పట్టణ ప్రజలను కోరుతున్నాను.


## గోప్య తండాలో గ్రామాభివృద్ధి దిశగా మరో కీలక చర్య



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 27:** గ్రామంలో కాలిపోయిన పాత మోటర్‌ను తొలగించి, కొత్త మోటర్‌ను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఫిట్టింగ్ చేయించి, నీటి సరఫరా సమస్యకు వెంటనే పరిష్కారం అందించిన గ్రామ సర్పంచ్ శ్రీ పొన్నోటి బాలాజీ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అవసరమైన పనులు వేగంగా పూర్తిచేస్తూ అభివృద్ధి పనులపై నిరంతరం శ్రద్ధ చూపుతున్న సర్పంచ్ గారికి గ్రామస్తుల కృతజ్ఞతలు. తెలిపారు

## నర్సప్పగూడ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్**



**తొలి అక్షరం/నందిగామ,జనవరి 27:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు,ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు అందరు ఉచిత సేవలు కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు మరియు మందుల పంపిణీ,ఉచిత నేత్ర వైద్య శిబిరం అందరు వినియోగించుకోవాలి. వృద్ధురాలు , పెద్దలు అందరూ ఈ కంటి ఉచిత వైద్యాన్ని వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం

**- కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**



**తొలి అక్షరం/నందిగామ,జనవరి 27:** నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మంగళవారం నాడు నూతనంగా ఎన్నికైన గ్రామ ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్యను తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించిన కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ రావు అలాగే కార్మిక సంఘం, డైరీ క్యాలెండర్ ను అందజేయడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ.... రాజకీయాలకు అతీతంగా గ్రామంలో మౌలిక వసతులు కృషి చేస్తూ ప్రజలు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని నీలా బెట్టుకోవాలి అలాగే గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడాలని సూచించడం జరిగింది.

## పుంగనూరులో ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు

**తొలి అక్షరం/అన్నమయ్య జిల్లా: జనవరి 27 :** అన్నమయ్య జిల్లా పుంగనూరు మండల కేంద్రంలో మంగళవారం జాతీయ ఎలక్ట్రిషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎలక్ట్రిషన్స్ వారు ఘనంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ DE శ్రీనివాసులు హాజరయ్యారు. బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులు జెండాను ఎగురవేసి ఎలక్ట్రిషన్ డే శుభాకాంక్షలు తెలిపారు.

